ప్రజాశక్తి
శుక్రవారం 23 ఆగస్టు 2024 5
శ్రీ సత్యసాయి

మునిమడుగులో మోడల్ అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కల్డాంగ్ లీ



మరువకు అడ్డంగా వేసిన మట్టి

చెరువు కట్ట కింద ఆక్రమించి సాగుచేసిన పంట

అడదాకులపల్లి చెరువు కట్ట ఆక్రమణ!

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని అడదాకులపల్లి చెరువు కట్ట భూమి ఆక్రమణకు గురైంది. కొందరు రైతులు తూములు, మరువలను సైతం ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో పక్క భూముల రైతులు దారి లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడదాకులపల్లి చెరువు ఆయకట్టు 139 ఎకరాలు ఉందని ఇరిగేషన్ శాఖ అధికారులు చెబుతుండగా రెవెన్యూ అధికారులు మాత్రం 111 ఎకరాలు మాత్రమే చెరువు ఆయకట్టు అని పేర్కొనడం విడ్డూరంగా ఉంది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తెలిపిన ఆయకట్టు సాగు విస్తీర్ణంలో 28 ఎకరాలు తేడా ఉంది. ఈ భూమి ఎవరి ఆధీనంలో ఉందో తేల్చాల్సిన అవసరం ఉంది.

అధికారులు సర్వే చేసి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలి : వెంకట రెడ్డి

రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు చెరువు కట్ట కింద ఉన్న భూములను సర్వే చేసి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలి. ఆక్రమించుకున్న వారిలో కొందరు రాజకీయ పార్టీల సానుభూతిపరులు ఉన్నారు. అధికారులు రైతుల పక్షాన నిలిచి తూములు, కాలువలను తెరిపించాలి. అధికారులు ప్రత్యేక చొరవ చూపితే రైతులకు న్యాయం జరుగుతుంది.

పొలంలోకి దారి లేదు..

చెరువు కట్ట కింద పంట సాగు చేస్తున్నా. పొలం లోకి రాకపోకలు సాగించాలంటే దారి లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాం. కొందరు వారి పొలాల ముందున్న చెరువు కట్ట భూమిని ఆక్రమించి దారి లేకుండా చేశారు.

అంజనప్ప, రైతు

తూములు, కాలువలను మూసేశారు

చెరువు కట్ట తూము, పంట కాలువలను ఆక్రమించి పూడ్చి వేశారు. చెరువు కట్ట కింద సాగు చేయాలంటే నీటి వసతి కావాలి. చెరువు తూములు, కాలువలు మూసివేస్తే మా పొలాలకు నీరు ఎలా వస్తాయి. కొందరు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని చెరువు కట్ట భూములను ఆక్రమించారు.

వెంకటేశులు, రైతు

కియా ఆధ్వర్యంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు

ప్రజాశక్తి-పెనుకొండ

కియా ఇండియా సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు, పండ్ల మొక్కల పెంపకం చేపడతామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్డాంగ్ లీ తెలిపారు. 'గుడ్ నైబర్' ప్రాజెక్ట్ కింద మండలంలోని మునిమడుగు గ్రామంలో గురువారం ఆయన మోడల్ అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రైతుల కోసం ఇంటిగ్రేటెడ్ విలేజ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బొజ్జిరెడ్డిపల్లి, దుద్దేబండ, మునిమడుగు గ్రామాల్లో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు నిర్మిస్తామన్నారు. ఇవి సురక్షిత, ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలు, తల్లుల సంరక్షణకు దోహదపడతాయన్నారు. ప్రతి కేంద్రంలో యాంటెనాటల్ కేర్‌రూమ్, అవుట్ డోర్ ప్లే ఏరియా, టాయిలెట్లు, కిచెన్, క్లాస్ రూంలు ఉంటాయన్నారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో సమగ్ర పండ్ల చెట్ల పెంపకం చేపట్టామని, తద్వారా పెనుకొండ, సికె.పల్లి మండలాల్లోని 20 గ్రామాల్లో 600 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. 40వేల పండ్ల చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో మునిమడుగు సర్పంచి అశ్వర్థనారాయణ, సిడిపిఒ శాంతలక్ష్మి, శ్రీనివాసులు, చిన్నవెంకటరాముడు, కియా ప్రతినిధులు షిమరంజయ్ పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా నిర్మూలనే ధ్యేయం

ఎస్పీ వి.రత్న

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలో గంజాయిని సమూలంగా నిర్మూలించే విధంగా చర్యలు చేపడతామని ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె గురువారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మత్తు పదార్థాలు రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకోసం ప్రణాళికతో ముందుకు వెళుతూ పోలీసులను ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తిలో గంజాయి సేవిస్తూ, అమ్మకాలు సాగిస్తున్నారన్న సమాచారం మేరకు కొందరు యువకులను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. యువత గంజాయికి బానిసల కాకుండా వారి తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రోజువారి జీవితంలో వారి నడవడికల ప్రవర్తన తీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. యువత గంజాయి మత్తులో పడకుండా తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్పీ సూచించారు.

పెనుకొండ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-పెనుకొండ

వంశీకృష్ణభార్గవ్

పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వంశీకృష్ణభార్గవ్ బదిలీ అయ్యారు. ఆయన ఇక్కడ రెండున్నరేళ్ల సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. 2024 ఎన్నికల్లో నియోజకవర్గ ఎంసిసి నోడల్ ఆఫీసర్‌గా పని చేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేశారు. ఏటా నిర్వహించే బాబయ్య స్వామి ఉరుసును ఆయన రెండుసార్లు విజయవంతంగా నిర్వహించారు. అలాగే నగర పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, తదితర అభివృద్ధి పనులు చేపట్టి అన్ని సామాజిక వర్గాల ప్రజల మన్ననలు పొందారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్

మెరుగైన విద్యుత్ సేవలందించాలి: ఎస్ఇ

ప్రజాశక్తి-హిందూపురం

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే సంస్థకు మంచి పేరు వస్తుందని విద్యుత్ శాఖ ఎస్ఇ సంపత్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి హాల్‌లో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఇ మాట్లాడుతూ హిందూపురం సబ్ డివిజన్ రూ. 135 కోట్ల ఆదాయంతో ప్రథమ స్థానంలో ఉందన్నారు. అదేవిధంగా సబ్ డివిజన్ వ్యాప్తంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద ఒక లక్ష సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే లక్ష్యంతో సిబ్బంది ముందుకు సాగాలన్నారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చడానికి క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు పనిచేయాలన్నారు. వినియోగదారులకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందుతుందన్నారు. గృహానికి అవసరమైన విద్యుత్ ను వాడుకొని మిగిలిన విద్యుత్‌ను విద్యుత్ శాఖకు విక్రయించడంతో ఆయా గృహదారులకు ఆదాయం లభిస్తుందన్నారు. శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడమే కాకుండా సంస్థ అభివృద్ధికి కషి చేయాల న్నారు. సదస్సులో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీ, సన్మిత్రా డీలర్ ఓబు లేసు, డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఏడీలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

25న సాహితీ సమ్మేళన యాత్ర

కదిరి టౌన్ : అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను, యోగివేమన చరిత్రను చాటి చెప్పేలా సాహితీ సమ్మేళనం యాత్ర ఈ నెల 25న కదిరిలో ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు శంకరనారాయణరాజు, చిన్నారావ్, బాబా ఫకద్దీన్ తెలిపారు. ఈ యాత్ర కదిరి నుండి కటారుపల్లి వేమన సమాధి తిమ్మమ్మ మర్రిమాను వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ప్రొఫెసర్ బాల సుబ్రహ్మణ్యం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు హాజరవుతున్నారన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసే కవి సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా 60 మంది కవులు హాజరు అవుతారని ఈ కార్యక్రమం సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్యక్షులు జాబిలి చాంద్ బాషా జయచంద్ర ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, పాల్గొని వేమన సాహితీ యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

రుణం కాజేతపై పోస్టల్ అధికారుల విచారణ

ఓబుళదేవరచెరువు : మండలంలోని కొండకమర్ల పోస్టాఫీసులో వీరప్ప గారి పల్లికి చెందిన చిన్నమ్మకు చెందిన ఆర్‌డి రుణం సొమ్ము కాజేతపై పోస్టల్ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ కొండకమర్ల పోస్టాఫీసుకు వెళ్లి బాధితురాలిని పిలిపించి విచారించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాధితురాలను విచారించామని నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు. ఖాతాదారులు డబ్బు కట్టిన తర్వాత పాసు పుస్తకం వారివద్దనే ఉంచుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుడు ఫోన్ నెంబర్లు ఖాతాకు లింకు చేసుకోవాలన్నారు. తద్వారా డబ్బు తీసుకున్న, డబ్బు జమ చేసిన వెంటనే ఫోన్‌కు మెసేజ్ వస్తుందన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించుకొని పాస్ పుస్తకానికి ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు దుర్గా, పోస్టుమాస్టర్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

న్యాయవాదికి మాజీ సిఎం జగన్ అభినందనలు

పెనుకొండ : పట్టణానికి చెందిన న్యాయవాది నాగరాజును వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జగన్ గురువారం వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 26 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర వైసిపి కమిటీ సభ్యులు హాజరయ్యారు. గతేడాది జులైలో లా నేస్తం పథకంపై నిర్వహించిన సమావేశం రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిర్వహించారని న్యాయవాది నాగరాజును జగన్ అభినందించినట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి యువ న్యాయవాదులు అవసరమని చెప్పినట్లు ఆయన తెలిపారు.

న్యాయవాది నాగరాజును అభినందిస్తున్న వైసిపి అధినేత జగన్

సిఎం హామీలు ఒక్కొక్కటిగా అమలు

ప్రజాశక్తి-మడకశిర , గుడిబండ

నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆగస్టు 1వ తేదీ సిఎం చంద్రబాబు గుండుమల గ్రామంలో సందర్శించిన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే రామప్ప కుటుంబానికి రూ. 60 వేల విలువ చేసే గొర్రెలు పంపిణీ చేశారు. ఓబుళమ్మ కుటుంబానికి ఇల్లు నిర్మించడానికి గురువారం జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, వెలుగు డిఆర్‌డిఎ పిడి నరసయ్య, సర్పంచి కరియన్న, ఎంపిటిసి పాండురంగప్ప, క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్ప, నాయకులు చంద్రప్ప, కిష్టప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవాస్తవాలు రాస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే

దినపత్రికల్లో అవాస్తవాలు రాస్తే సహించేది లేదని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు హెచ్చరించారు. మడకశిరలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయంలో కేంద్రం నిధులు మంజూరైనా వైసిపి ప్రజాప్రతినిధులు కమీషన్ కోసం కక్కుర్తి పడి నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను గాలికి వదిలేశారని విమర్శించారు. నియోజకవర్గ టిడిపిలో గ్రూపులో ఉన్నాయని, ఎమ్మెల్యే నాన్ లోకల్ అని రాయడం తగదన్నారు. సిఎం చంద్రబాబు, నారా లోకేష్ నాయకత్వంలో ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామితో కలిసి ఒక కుటుంబంలా పని చేస్తున్నామన్నారు. తనపై మహిళను వేధించినట్లు కేసు ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే మీ పత్రికను మూసివేస్తారా అని సవాల్ చేశారు.

గుండుమలలో ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

అతిసార మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి

అతిసార మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

గుడిబండ : మండలంలోని కొంకల్లు గ్రామంలో అతిసార వ్యాధితో మరణించిన కుటుంబాలను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు చొప్పున 6 కుటుంబాలకు రూ. 1.2 లక్షలు అందజేశారు. రొళ్ల మండలంలోని ఎం.రాయపురం గ్రామంలో అతిసార వ్యాధితో మరణించిన కుటుంబాలను పరామర్శించి రూ. 20వేల చొప్పున 3 కుటుంబలకు రూ. 60 వేలు అందజేశారు.

సహకార సంఘం సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-గోరంట్ల

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ విధానంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సహకార సంఘాల సిబ్బంది పట్టణంలోని ఎడిసిసి బ్యాంకు ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా నాబార్డ్ వారి సహకారంతో ఎపిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో ఎపి సిఒబి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డికి సమస్యలు వివరించినా ఫలితం లేదని, దీంతో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజర య్యామన్నారు. ఈ నెల 23వ తేదీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ సంబం ధిత ఏ కార్యక్రమంలో పాల్గొనకుండా పెన్ డౌన్ చేస్తామన్నారు. ఈ నెల 24వ తేదీ విజయవాడలోని అలంకార్ ధర్నా చౌక్ వద్ద జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేపడతామని తెలిపారు. అందులో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు పాల్గొంటామన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్ఎల్ఎన్ గుప్తా, అసిస్టెంట్ మేనేజర్ హరికృష్ణ, సహకార సంఘాల సిఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న సహకార సంఘం ఉద్యోగులు

రైతుకు పాముకాటు

ప్రజాశక్తి-పెనుకొండ

మండలంలోని రాంపురం పంచాయతీ హనుమంపల్లి గ్రామంలో గురువారం పాము కాటు వేయడంతో ఓ రైతు అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. రైతు ముత్యాలప్ప తమ పొలంలో అమర్చిన డ్రిప్పు పైపులను పక్కకు తీస్తున్న సమయంలో పాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 సాయంతో పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాలల సంరక్షణ గృహాలను పకడ్బందీగా నిర్వహించాలి

హిందూపురం : బాలల సంరక్షణ గృహాలను పకడ్బం దీగా నిర్వహించాలని సిడిపిఒ రెడ్డి రమణమ్మ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహం, శ్రీ సత్య సాయి సేవాసదన్ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం డిపిఒ ఖలీల్‌బాషా, డిసిపిఒ మహేష్, పిఒ ఇన్‌ఛార్జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని బాలుర వసతిగృహ ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గాన్ని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి సమక్షంలో గురువారం రాత్రి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదుపు తప్పి పొదల్లోకి దూసుకెళ్లిన వాహనం

బైక్‌పై ఆకతాయి చేష్టలు.. తృటిలో తప్పిన ప్రమాదం

రొద్దం : మండలంలోని పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలో రొద్దం, పెద్దకోడిపల్లి గ్రామాల మధ్య గురువారం ఓ వాహనం(అప్పే ట్రక్) ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కన ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది. ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆకతాయిలు ఇష్టారాజ్యంగా నడపడంతో పెను కొండ వైపు నుంచి వేగంగా వచ్చిన అప్పే వాహనం వారిని తప్పించబోయి రోడ్డు పక్కన ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఎదురుగా వాహనం రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జగరకపోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఓటరు నమోదు కార్యక్రమం తనిఖీ

లేపాక్షి : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మైదుగోళం గ్రామంలో బూత్ లెవెల్ అధికారులు చేపట్టిన హౌస్ టు హౌస్ సర్వేను గురువారం తహశీల్దార్ తనిఖీ చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ బిఎల్ఒలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు వివరాలు సేకరించాలన్నారు. తహశీల్దార్ వెంట బిఎల్ఓ కరుణాకర్, సూపర్‌వైజర్ గౌస్ ఉన్నారు.

హెచ్ఐవి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

పుట్టపర్తి అర్బన్ : హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ఆ సంస్థ అధ్యక్షులు డిపి బలరాం సారథ్యంలో ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ రూమ్ సహకారంతో సత్య సాయి జిల్లాలో 8 మండలాలైన పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, గోరంట్ల, పెనుకొండ, సోమందపల్లి, రొద్దం, సికె పల్లి లో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆంజనేయులు తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారికి పాఠశాలల్లో, కళాశాలలో, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది మీకు తెలుసా అనే నినాదంతో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆంజినేయులు

ధర్మవరం టౌన్ : స్థానిక కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం సంస్థ డైరెక్టర్ భరత్, ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, ప్రభుత్వాస్పత్రి ఐసిటీసీ కౌన్సిలర్ అరవింద్, మైత్రిసంఘం ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ, ప్రాజెక్టు మేనేజర్ నవీన్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ గోపాల్‌నాయక్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, భువనేశ్వరి, పుష్పావతి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నల్లచెరువు : మండలంలోని గొర్లవాండ్లపల్లికి చెందిన వైసిపి కార్యకర్త అన్వర్(30) అనారోగ్యంతో కదిరిలోని నిజాంవలి కాలనీలో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి, సమీవుల్లా పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం

సోమందేపల్లి : స్థానిక శ్రీసాయి ఆసుపత్రి నిర్వాహకులు రాఘవేంద్రకుమార్, మహేశ్వరి ఆధ్వర్యంలో గురువారం సోమందేపల్లిలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదలకు మంచి వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అనంతపురం నగరంలోని సవీరా ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. శిబిరంలో 69 మందికి జిఆర్‌బిఎస్, ఈసీజీ, 2డి ఎకో, బిపి, గుండె సంబంధిత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. కొద్దిపాటి ప్రమాదంగా ఉన్న పేషెంట్లను సవీరా ఆసుపత్రికి రెఫర్ చేశామని, వారికి అవసరమైన వైద్య ఖర్చులు కూడా శ్రీసాయి ఆసుపత్రి యజమాన్యం భరిస్తుందన్నారు. ప్రతి 3 నెలలకు ఓ సారి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

శిబిరంలో గుండె పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి - నంబులపూలకుంట

మండల కేంద్రంలోని కొత్త రోడ్డు వద్ద ఉన్న కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు కోరారు. ఈసందర్భంగా వారు ఆమట్లాడుతూ కాలనీలో 20 కుటుంబాలు నివాసమున్నామన్నారు. ట్రాక్టర్ల ద్వారా గాని ఇతర మోటర్ పంపు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పరిగి

మండల కేంద్రంలోని జడ్పిహెచ్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా భగత్, కార్యదర్శిగా మహేష్, ఉపాధ్యక్షులుగా అభి, వినోద్, ప్రశాంత్ కుమార్, సహాయ కార్యదర్శిగా మహేంద్ర, పృథ్వీ, అరవింద్ తో పాటు 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామసభలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామ సభలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఇరవై పంచాయతీలకు గాను పదిహేను పంచాయతీలలో శుక్రవారం గ్రామసభలు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ అబ్దుల్‌నబీ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి
I.A.NO:304/2023 in O.S.NO:201/2023
Between:
1.ఘంటిషేక్ నూర్‌జహాన్, భర్త లేట్ అల్లబకష్, @ బక్స్,
2.ఘంటిషేక్ ఖలందర్ బాష, S/o లేట్ అల్లబకష్, @ బక్స్,
3.ఘంటిషేక్ గౌసుబాష, తండ్రి లేట్ అల్లబకష్, @ బక్స్,
4.ఘంటిషేక్ శామిర, తండ్రి లేట్ అల్లబకష్, @ బక్స్,
All are Residing at D.No:9-259, పోస్టు ఆఫీసు స్ట్రీట్, మశానంపేట, రాయచోటి రోడ్డు, కదిరి-టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...పిటిషనర్స్-వాదులు
మరియు
ఘంటిషేక్ ఆశాబీ మరియు తొమ్మిది మంది...రెస్పాండెంట్స్
రెండవ, ఐదవ మరియు ఆరవ రెస్పాండెంట్స్‌కు నోటీసు
ఇందుమూలముగా రెండవ రెస్పాండెంట్స్ అయిన ఘంటిషేక్ గుల్జార్, భర్త లేట్ జి.శౌకత్, మరియు ఐదవ రెస్పాండెంట్స్ అయిన ఘంటిషేక్ హాసీనా, తండ్రి లేట్ ముసికీన్‌షా మరియు ఆరవ ప్రతివాది అయిన ఘంటిషేక్ బషీర్, తండ్రి లేట్ ముసికీన్‌షా All are Residing at D.No:10-328-1, మదర్‌షా స్ట్రీట్ behind నానదర్గ, కదిరి-టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా అయిన మీకు తెలియజేయడమేమనగా పిటిషనర్స్ తన పిటిషన్‌లో కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై టెంపరరీ ఇంజంక్షన్ కొరకు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తం 30/08/2024వ తేదిన వాయిదా వున్నది. కావున సదరు తేదిన మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:30/08/2024
స్థలం:కదిరి
కె.చౌడప్ప,బి.యస్‌సి,బి.ఎల్.,
పిటిషనర్స్ తరుపు వకీలు, కదిరి టౌన్,
శ్రీ సత్యసాయి జిల్లా.సెల్:9966350645

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి
O.S.NO:201/2023
Between:
1.ఘంటిషేక్ నూర్‌జహాన్, భర్త లేట్ అల్లబకష్, @ బక్స్,
2.ఘంటిషేక్ ఖలందర్ బాష, S/o లేట్ అల్లబకష్, @ బక్స్,
3.ఘంటిషేక్ గౌసుబాష, తండ్రి లేట్ అల్లబకష్, @ బక్స్,
4.ఘంటిషేక్ శామిర, తండ్రి లేట్ అల్లబకష్, @ బక్స్,
All are Residing at D.No:9-259, పోస్టు ఆఫీసు స్ట్రీట్, మశానంపేట, రాయచోటి రోడ్డు, కదిరి-టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...వాదులు
మరియు
ఘంటిషేక్ ఆశాబీ మరియు తొమ్మిది మంది ...ప్రతివాదులు
రెండవ, ఐదవ మరియు ఆరవ ప్రతివాదులకు నోటీసు
ఇందుమూలముగా రెండవ ప్రతివాది అయిన ఘంటిషేక్ గుల్జార్, భర్త లేట్ జి.శౌకత్, మరియు ఐదవ ప్రతివాది అయిన ఘంటిషేక్ హాసీనా, తండ్రి లేట్ ముసికీన్‌షా మరియు ఆరవ ప్రతివాది అయిన ఘంటిషేక్ బషీర్, తండ్రి లేట్ ముసికీన్‌షా All are Residing at D.No:10-328-1, మదర్‌షా స్ట్రీట్ behind నానదర్గ, కదిరి-టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా అయిన మీకు తెలియజేయడమేమనగా వాదులు తన దావాలో కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిలో హక్కు భాగపరిష్కారం కొరకు దావా దాఖలు చేసుకున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 30/08/2024వ తేదిన వాయిదా వున్నది. కావున సదరు తేదిన మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:30/08/2024
స్థలం:కదిరి
కె.చౌడప్ప,బి.యస్‌సి,బి.ఎల్.,
పిటిషనర్స్ తరుపు వకీలు, కదిరి టౌన్,
శ్రీ సత్యసాయి జిల్లా.సెల్:9966350645

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కదిరి
E.P.NO:12/2020 in O.S.NO:169/2014
Between:
శ్రీమతి సి.సుమతి W/o సి.బాలకృష్ణ D.No:1-33-2-MC-1, రాజేంద్ర ప్రసాద్ స్ట్రీట్, కదిరి-టౌన్ మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ...డిక్రీహోల్డర్
మరియు
జి.ప్రభాకర్ రెడ్డి తండ్రి చంద్రశేఖర్ రెడ్డి, Art Teacher, D.No:1-1135-8K, Near రామాలయం, అడపాల స్ట్రీట్ కదిరి-టౌన్ మరియు మండలం. ...జెడ్జిమెంట్ డెట్టార్
వేలము ప్రకటన
పై దావాలో E.P. డిక్రీహోల్డర్ తన E.P.లో భాకీ మొత్తం రాబట్టు నిమిత్తమై జడ్జిమెంట్ డెట్టార్‌కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టులో 13/09/2024 వ తేదిన ఉదయం 10:30 ని॥లకు వేలము జరపబడును. ఆసక్తిగల వారు వేలములో పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు
అనంతపురం ఆర్.డి. ప్రస్తుతము శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఆర్.డి.కదిరి సబ్.రి.డి.కి చేరిన సైదాపురం రెవెన్యూ గ్రామ పరిధి కదిరి-టౌన్ & మునిసిపాలిటీ & మండలంలో ఇల్లు నెంబర్:1-1135-8K.
Measuring: North-South:17 1/2 Feet. East-West:65 Feet=1137.5 Squir Feets bearing HSC No:32473955,
చెక్కుబంది: తూర్పు-రస్తా, పడమర-Drainage water chanel, ఉత్తరం- L.I.C, మల్‌రెడ్డి ఇల్లు, దక్షిణం- ప్రతాప్ రెడ్డి కాలీజాగ, Situated at S.No:209, at రామాలయం, స్ట్రీట్ నియర్ రౌండు బిల్డింగ్ అడపాల స్ట్రీట్, కదిరి టౌన్ మరియు కదిరి మునిసిపాలిటీ,
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:13/09/2024
స్థలం:కదిరి
కె.చౌడప్ప,బి.యస్‌సి,బి.ఎల్.,
డిక్రీహోల్డర్ తరుపు వకీలు, కదిరి టౌన్,
శ్రీ సత్యసాయి జిల్లా.సెల్:9966350645

ఫిజియోథెరపిస్టుల తొలగింపుపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్

విలేకరులతో మాట్లాడుతున్న ఇఎస్. వెంకటేష్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

అక్రమంగా తొలగించిన ఫిజియో థెరపిస్టులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారిని ఎందుకు తొలగించారో క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఫిజియోథెరపిస్టులు మాధవి, అనిల్, దినకర్‌ను వెంటనే పనిలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వీరు గత 14 సంవత్సరాలుగా సమగ్రశిక్షలో ఫిజియో థెరపిష్టులుగా బుక్కపట్నం, కదిరి, హిందూపురం ప్రాంతలలోని భవిత కేంద్రాలలో నిజాయితీగా పని చేస్తున్నారని అన్నారు. వారిని జూలై 19న డీఈవో ఎలాంటి కారణాలు లేకుండానే వ్యక్తిగత కక్షతో తొలగించడం బాధాకరమన్నారు. వీరు విధి నిర్వహణ సక్రమంగా ఉందని ఆయా ఎంఇఒలు నివేదిక ఇచ్చిన కూడా వాటిని ఖాతరు చేయడం లేదన్నారు. ఈవిషయంపై సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కో - కన్వీనర్ ముత్యాలు, శంకర్ రెడ్డి, వెంకటేష్, శ్రావణి, బ్యాల్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా అభివృద్ధి పనులు గుర్తించాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి జవాబుదారీగా పనిచేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామ అభివృద్ధి పనులు గుర్తించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామ సభలు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. తాను నియోజకవర్గంలోని కొత్త చెరువు, , బుక్కపట్నం, నల్లమాడ, ఓడి చెరువులో ఏర్పాటు చేసే గ్రామ సభలకు హాజరుకానున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో ఒక్క గ్రామ సభ కూడా నిర్వహించలేకపోయారని, రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. కేంద్రం నుంచి నేరుగా స్థానిక సంస్థలకు మంజురయ్యే నిధులను కూడా వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించిందని విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు గ్రామ సభలు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు గుర్తించబోతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె సోదరులు రిటైర్డ్ ప్రిన్సిపల్ పల్లె రామకృష్ణా రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లె చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటలను ఎఫ్‌పిఒలకు మాత్రమే విక్రయించండి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్మకుండా ఎఫ్‌పిఒలకు మాత్రమే విక్రయించి మోసం లేకుండా ప్రయోజనం పొందాలని ఎఎఫ్ ఎకాలజీ సంస్థ, ఎఫ్‌పిఒ కోఆర్డినేటర్ శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పోతుకుంట ఆర్డీటీ పాఠశాలలో సంఘం పాలకవర్గ సభ్యులు ఎనిమిదవ వార్షిక మహాసభలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ధర్మవరం రైతు ఉత్పత్తిదారుల సంఘములో ధర్మవరం పరిధిలోని 22 గ్రామాల నుండి రైతులు 400 మంది సభ్యులుగా ఉన్నారని, వీరందరూ కూడా నేరుగా ఎఫ్‌పిఒలకు మాత్రమే విక్రయించాలని కోరారు. ఎఫ్‌పిఒ ఏర్పాటుచేసిన రైతు అంగళ్ల నుండి రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు, డ్రిప్పు స్పింకర్లు, తార్పల్లిను పట్టలు, స్ప్రేయర్లు, దాణా, జొన్నలు, ఉలువలు, కందులు, ఆముదం మొదలైన విత్తనాలు తక్కువ ధరలకే సంఘ సభ్యులుకు విక్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల టీం లీడర్ దస్తగిరి, ఎఫ్‌పిఒ మేనేజర్ ప్రతాప్ కుమార్, నంద, సీఈవోలు నరసింహులు, మోహన్, ఎస్‌టిఒలు విక్రమ్, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు పటిష్టచట్టం చేయాలి

ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ

పుట్టపర్తిలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మహిళల రక్షణకు పటిష్ట చట్టం చేయాలని రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు జయసింహ, నాగరత్న డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌ను హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్, మానవహక్కుల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నిత్యం ఎక్కడో ఒక చోట అన్యాయానికి గురవుతున్నారన్నారు. వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను సమర్థవంతంగా పనిచేసేలా మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ, ఇన్నర్ వీల్ ప్రతినిధులు నాగభూషణ. రమేశ్, శివయ్య, పర్వీన్, రాజేశ్వరి, బాగ్యలక్ష్మీ, హ్యూమన్ రైట్స్ సభ్యులు పవన్, శామీరే విద్యార్థినులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిఐటియు పట్టణ కన్వీనర్ పైపల్లి గంగాధర్ విమర్శించారు. కోల్‌కతాలో మహిళా డాక్టర్ పై జరిగిన హత్యాచారానికి నిరసనగా మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి సర్కిల్‌లో గురువారం రాత్రి 7 గంటలకు మహిళలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి వారం రోజులు అవుతుండా ఇప్పటికీ దోషులను శిక్షించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు సుధాకర్, మహిళలు పద్మావతి, నారాయణమ్మ, ప్రీతి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా ధర్మవరం పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం గాంధీ నగర్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ బుట్రా సాయి, డైరెక్టర్ బుట్రా జగదీష్, కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, కళాశాల ఏవో, అధ్యాపకులు పాల్గొన్నారు.

పక్కాగా ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్

సమావేశంలో మాట్లాడుతున్న సిసిఎల్ఎ అడిషనల్ కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - బత్తలపల్లి

అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు (ఫ్రీహోల్డ్) పొందిన రైతన్నల భూముల రీ వెరిఫికేషన్ వివరాలను ప్రత్యేక ఫారం లో సవివరంగా నమోదు చేయాలని సీసీఎల్‌ఏ అడిషనల్ కమిషనర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం బత్తలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ధర్మవరం ఆర్డీవో శివరామిరెడ్డి, ధర్మవరం సబ్ రిజిస్టర్ సివి రమణరావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ నటరాజన్‌తో కలిసి సీసీఎల్‌ఏ అడిషన్ కమిషనర్ ప్రభాకరరెడ్డి ఫ్రీహక్షల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీవెరిఫికేషన్ చేయాల్సిన విధానాన్ని వీఆర్వోలకు అవగాహన కల్పించారు. గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూముల చట్ట సవరణ ద్వారా ఫ్రీహోల్డ్ అయిన భూముల రిజిస్ట్రేషన్లను కూటమి ప్రభుత్వం నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ భూములన్నింటిపైనా త్వరితగతిన విచారణ నిర్వహించి రీవెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో రెవిన్యూ సిబ్బంది రీ వెరిఫికేషన్ లో పూర్తిగా నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని అందులో శ్రీ సత్యసాయి జిల్లా ఒకటని అన్నారు. ఈ జిల్లాలో బత్తలపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారన్నారు. రైతులకు ప్రభుత్వం ఏ సంవత్సరంలో అసైన్మెంట్ చేసింది, ఆన్‌లైన్‌లో ఎవరి పేరు ఉంది, ఫ్రీహోల్డ్ రైతుఎవరు, రిజిస్ట్రేషన్ ఎవరి పేరున అయింది అన్న వివరాలను రీవెరిఫికేషన్ చేసే సమయంలో ప్రత్యేక ఫారంలో సవివరంగా నమోదు చేయాలన్నారు.ముఖ్యంగా పైలట్ మండలంగా ఎంపికైన బత్తలపల్లి మండలంలో రిజిస్ట్రేషన్ అయిన 232 ఫ్రీహోల్డ్ భూములలో ఎన్ని రిజిస్ట్రేషన్ అయ్యాయి,మార్ట్ గేజ్, అమ్మకాలు ఎన్ని రిజిస్ట్రేషన్ అయ్యాయి తదితర వివరాలన్నింటినీ నమోదు చేసి వాటిని అందజేయాలని వీఆర్వోలకు సూచించారు. ఈ పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. సాయంత్రం నుండి రాత్రి 9 గంటల వరకు రికార్డులను పరిశీలించారు.ఈ సమావేశంలో భూసర్వే తహశీల్దార్ సునీత, సిఎస్‌టిటి శారద, సర్వేయర్ జోసఫ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సాయి లీల, వీఆర్వోలు పాల్గొన్నారు.

సిఐను సన్మానిస్తున్న 'చిలకం'

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం రూరల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి రూరల్ సిఐ ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం తన స్వగృహంలో కలిసిన సిఐ ప్రభాకర్‌ను చిలకం సన్మానించారు. అనంతరం రూరల్ పరిధిలో శాంతిభద్రతలు తదితరవిషయాలపై చర్చించుకున్నారు.

అనాథల పాలిట ఆత్మబంధువులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

నిరాశ్రయులైన కుటుంబాలకు ఆపన్న హస్తం అందించడంలోనూ, అనాథలను ఆదుకోవడంలో, అనాథ మృతదేహాలను ఖననం చేయడంలో పుట్టపర్తి కి చెందిన ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆత్మబంధువులుగా ఉంటారని నిరూపించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న యునైటెడ్ స్టేట్స్ చెందిన సత్య సాయి భక్తుడు ఎస్ నాథ్ తనేజ్ (70) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. ఆయన అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు, మిత్రులు ఎవరూ లేకపోవడంతో పోలీసుల అనుమతితో ఖిద్మత్.ఎ.ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్పందించారు. ట్రస్ట్ సభ్యులు, షామీర్, అలీ, సాయి, మాతాంగి ,చాంద్, షాకీర్, సాదిక్, సాయి ప్రసాద్ వైకుంఠ రథం లో మృతదేహాన్ని తీసుకెళ్లి సంప్రదాయ బద్ధంగా కర్నాటక నాగేపల్లి వద్ద ఉన్న విద్యుత్ దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

కేక్‌కట్ చేస్తున్న నాయకులు, అభిమానులు

చిరంజీవి అభిమానుల సంబరాలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాధికా థియేటర్ నందు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా లక్ష్మణ కుటాల మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్ , రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి సభ్యులు చక్రధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి విద్యార్థి నడవాలని కొత్తచెరువు సిఐ ఇందిరా పేర్కొన్నారు. గురువారం శ్రీ చైతన్య పాఠశాల ఉమ్మడి జిల్లా ఏజీఎం సుబ్బారెడ్డి, విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉజ్వల భారత్ ర్యాలీలో ఆమె పాల్గొని ప్రసంగించారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కొత్తచెరువు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు ఎలాంటి స్వార్థం లేకుండా దేశానికి సేవ చేశారని వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ కుమార్ రెడ్డి, డీన్ హనుమంతు, ఏవో కేశవరెడ్డి, పిఇటి నరేంద్ర, సుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకుందాం

బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు

ప్రజాశక్తి- ధర్మవరం టౌన్

బీసీల సమస్యలను కలిసికట్టుగా పోరాడి పరిష్కరించుకుం దామని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్జీవో హోంలో బీసీల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కదిరిగేటు వద్ద నుంచి గాంధీనగర్, ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలేజ్ సర్కిల్ మీదుగా ఎన్‌జిఒ హోం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కేశన శంకరరావు మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించాలన్నారు. బీసీల సమస్యలను అందరం ఐక్యమత్యంగా ఉండి సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ హత్య కేసు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం మలగూరు వద్ద మేకల కాపరి జయమ్మ హత్య కేసును హిందూపురం సబ్ డివిజన్ పోలీసులు ఛేధించారు. మేకల కాపరి జయమ్మ 19వ తేదీ హత్యకు గురైంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి హత్య జరిగిన 48 గంటల లోపే నిందితులను అరెస్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. గొర్రెలను దొంగతనం చేసే సమయంలో మేకలకాపరి జయమ్మను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు అంగీకరించారు. నిందితులు సోమందేపల్లి మండలం ఈదుల బలాపురానికి చెందిన కంబాలప్పగారి హరిఇ అరెస్టు చేసి అతని నుంచి స్వాదీనం చేసుకున్న 13 మేకలను జయమ్మ కుమారుడికి అప్పగించారు. కేసును 48 గంటల్లో ఛేధించిన పెనుకొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో హిందూపురం అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, చిలమత్తూరు ఎస్ఐ మునీర్ అహమ్మద్ తో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనర్దాన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణ పరిధిలోని కర్నాటక నాగేపల్లికి వెళ్లే రోడ్డులో గల సందీప్ విల్లాస్‌లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు. విలాస్ లోని ప్లాట్ నెంబర్ 40 లో ఉన్న పుట్టపర్తి మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మ ఇంట్లోని బంగారం, నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. వెంకట బ్రహ్మ భార్య ఫైఫ్లోర్ లో పడుకుని ఉండగా దుండగులు ఇంటికి ప్రక్కన ఉన్న మరో తలుపు తాళాన్ని బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి పడక గదిలోని అల్మారాలలో బీరువాలో దాచిన బంగారం నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. బంగారు మొత్తం ఎత్తుకెళ్లి వాటి బాక్స్ లు మాత్రం అక్కడే వదిలేసి వెళ్లారన్నారు. పని నిమిత్తం బయటకు వెళ్లిన వెంకట బ్రహ్మ అర్థరాత్రి ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. విఐపిలు ఉండే విలాస్ లో భారీ చోరీ జరగడంపై విల్లాలో ఉన్న వారు భయాందోళనకు గురవుతున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విల్లాస్ లో చోరీ జరగడంపై ఆధారాల కోసం సిసి కెమెరాలలో నిక్షిప్తమైన సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సుంది.

రెండు ద్విచక్ర వాహనాలకు నిప్పు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో హస్నాబాదులో ఇక్బాల్ అనే వ్యక్తి తన నివాసం వద్ద ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాల్చివేశారు. ఎంఎఫ్ రోడ్డులో టీ స్టాల్ నిర్వహిస్తు జీవనం చేస్తున్న ఇక్బాల్ అనే వ్యక్తి హస్నాబాదులో నివాసం ఉంటున్నాడు. తన ఇంటి ఆవరణంలో నిలిపిన రెండు ద్విచక్ర వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీనిపై ఇక్బాల్ వన్ టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తనవద్ద ఇదివరకు పనిచేస్తున్న ముబారక్ అనే వ్యక్తి ఈ ఘటనకు పాల్పడి ఉంటాడని, అతడిని పనినుంచి తొలగించడంతో ఇలా చేసి ఉంటాడని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

రెండు చోట్ల చోరీలు : పట్టణంలోని రెండవ స్టేషన్ పరిధిలో రెండు ప్రాంతాలలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. రొద్దం మండలం దొడఘట్ట గ్రామానికి చెందిన రైతు శంకర్ రెడ్డి రైలు దిగి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు వెంబడించి, ఇతని వద్ద ఉన్న రూ. 20 వేలు ఎత్తు కెళ్లారు. దీనిపై రెండవ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. అదే విధంగా రహమత్ పురం రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నా బై పాస్ రోడ్డులో పాన్ షాపు నిర్వహిస్తున్న కలీం పాన్ షాపు తాళాలను పగల గొట్టిన దుండగులు షాపులో ఉన్న సిగరెట్ పాకెట్లు, రూ.10వేల వరకు నగదును ఎత్తుకెళ్లారు. ఈఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని కేతిరెడ్డికాలనీలో అక్రమంగా కర్నాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 43 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. కేతిరెడ్డికాలనీలో ఉప్పరచంద్ర అనే వ్యక్తి కర్నాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావటంతో సిబ్బంది అక్కడికి వెళ్లి నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఎవరైన అక్రమ మద్యం అమ్మినా, గుట్కా, మట్కా, పేకాట ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని మారుతీనగర్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.42,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. మారుతీనగర్‌లోని ఓ ఇంటిపై పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు.

వృద్ధుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని గొర్లవాండ్లపల్లికి చెందిన రొద్దం సూర్యనారాయణ రెడ్డి (65) మృతదేహం గురువారం నల్లచెరువు పాత స్టేషన్ సమీపంలో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. సూర్యనారాయణరెడ్డి ఇంటినుంచి వెళ్లిపోయాడని అప్పటి నుంచి కన్పించడం లేదని రెండు నెలల క్రితం అతని కుటుంబ సభ్యులు నల్లచెరువు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెపాపరు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు.

యువకులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి సమీప ప్రాంతాలలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. దిశా డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, పుట్టపర్తి అర్బన్ సిఐ సునీత, ఎస్ఒజి, స్పెషల్ పార్టీ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించి గంజాయి సేవిస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఆ యువకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వారి తల్లిదండ్రుల సమక్షంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ సునీత కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు రోజువారి జీవితంలో వారు ఏం చేస్తున్నారో గమనించాలన్నారు. డగ్స్‌ను విక్రయించే వారిపైనే ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని డిఎస్‌పి హెచ్చరించారు.

రూరల్ సిఐని కలిసిన నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

రూరల్ సిఐ ప్రభాకర్‌ను పలువురు టిడిపి నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, మాజీ కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బీమినేని విజయ్ సారధి, జంగం నరసింహులు, విజయ్ చౌదరి, అమర సుధాకర్ నాయుడు, ముచ్చురామి కిష్టా, శ్రీనివాస్ రెడ్డి, ఎలుకుంట్ల రాంమోహన్ చౌదరి తదితరులు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తచెరువు సిఐగా ఇందిర

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు అప్‌గ్రేడ్ సిఐగా ఇందిర గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కొత్త చెరువులో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన కర్తవమని, స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉంటామని అన్నారు.

ఎస్పీని కలిసిన డీఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్నను హిందూపురం డీఎస్పీ కెవి మహేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ల ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు.